RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 157 పేజీలు - 08 వెల - 02/- బుధవారం 30 ఏప్రిల్ 2025



RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com



**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 157 పేజీలు - 08 వెల - 02/- బుధవారం 30 ఏప్రిల్ 2025


# నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

**- ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ**



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్29:** తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు– సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన

వివరాలు 2లో



## ఉగ్రవాదం అణచివేతలో
# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

- సైన్యం నిర్ణయం మేరకు ఆపరేషన్ నిర్వహణ
- భారత సైన్యం శక్తి సామర్థ్యాలపై అపార నమ్మకం
- ఉన్నతస్థాయి సమీక్షలో ప్రధాని మోడీ విస్పష్ట ప్రకటన

**అక్షర వేదం/న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహోమానికి పాల్పడి వారం రోజులు పూర్తయింది. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు దృఢచిత్తంతో ఉన్నమని ప్రధాని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. తీవ్రవాదం అణిచివేయడంలో, అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ

వివరాలు 2లో

## దేశానికి రోల్ మోడల్‌గా
# భూ భారతి

- రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం
- భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి



**అక్షర వేదం/వరంగల్,ఏప్రిల్29:** దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు. భూ భారతి 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా ప్రదర్శించి అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక

వివరాలు 2లో

## మిస్ వరల్డ్ పోటీలకు
# పటిష్ట ఏర్పాట్లు

- లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు
- చారిత్రక ప్రాంతల సందర్శనకు ఏర్పాటు చేయండి
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్29:** మిస్ వరల్డ్ పోటీలను అయతంత కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో

వివరాలు 2లో



# ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలుడు

- ముగ్గురు కార్మికుల దుర్మరణం

**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి,ఏప్రిల్29:** జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. మోటకొండూరు మండలం కాటేపల్లి వద్ద ఉన్న ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి భవనం కుప్పకూలి పోయింది. గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి

వివరాలు 2లో



# గద్వాల జిల్లాలో రోడ్డు ప్రమాదం

**- ఇద్దరు నర్సింగ్ విద్యార్థుల దుర్మరణం**

**అక్షర వేదం/గద్వాల,ఏప్రిల్29:** జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు–చేసుకుంది. జిల్లా కేంద్రంలో నర్సింగ్ విద్యార్థులను బోలేరా వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఐదుగురు విద్యార్థినులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడని వారిని గద్వాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు– వైద్యులు తెలిపారు. నర్సింగ్ కాలేజ్ నుంచి హాస్టల్ కు వెళ్లే క్రమంలో బస్ పాయింట్ దగ్గర ఆగినప్పుడు ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. గద్వాల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు నర్సింగ్ విద్యార్థిణులు మృతి చెందడం పట్ల ఆరోగ్యశాఖ మంత్రి దామోదర

వివరాలు 2లో

## బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు
# రాజకీయాలు

- కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికలో అవినీతి ప్రస్తావన లేదు
- ఉత్తమ్ వ్యాఖ్యలను ఖండించిన మాజీమంత్రి హరీశ్‌రావు



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్29:** కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక మీద నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ మాట్లాడినవన్నీ అబద్ధాలేనని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదన్నారు. రాష్ట్రమంతటా బీఆర్ఎస్ రజతోత్సవ సభ, కేసీఆర్ ప్రసంగంపై చర్చ జరుగుతోందనే అక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్డీఎస్ఏ ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారిందని హరీశ్‌రావు ఆక్షేపించారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై హరీశ్‌రావు స్పందించారు.

వివరాలు 2లో

## పాక్ ప్రతినిధుల్లా
# కాంగ్రెస్ నేతల తీరు

- సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతరకర పోస్టులు - పాక్ నేతలు రీ ట్వీట్ చేయడం దేనికి సందేశం - కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



# కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

- కేంద్రం నివేదకను తప్పుపట్టడం దుర్మార్గం
- సొంత నిర్ణయాలతో లక్షకోట్లు నీటిపాలుచేశారు
- అయినా సిగ్గూఎగ్గు లేకుండా మాట్లాడితే ఎలా..?
- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్29:** కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కావాలని ఎదురు దాడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిం చాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంతపెద్ద కుంభ కోణం జరిగి లక్షకోట్లు నీటి పాలైతే దానిమీద వారికి చీమకుట్టినట్లుగా కూడా

వివరాలు 2లో

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

## ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అక్కడకు చేరుకొని పరిశీలిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మోటకొండూరులోని ప్రీమియర్ ఎక్స్ ఎ÷-లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించింది. పేలుడు ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పేలుడు ధాటికి భవనం కుప్పకూలిపోయింది. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న నలుగురు కార్మికులు గాయపడ్డారు. మరో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు.. ఘటనా స్థలంలో ఇద్దరు మృతి చెందారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాల కింద ఇద్దరి మృతదేహాలు ఉన్నట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జేసీబీ సహాయంతో శిథిలాల్లో చిక్కుకున్న వారికోసం గాలింపు చేపట్టారు. కార్మికుల మృతితో గ్రామస్తులు కంపెనీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులతో గ్రామస్తుల వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి.

## గద్వాల జిల్లాలో రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

రాజనర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న అమ్మాయిలు, చిన్న వయసులోనే ఇలా మరణించడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సంతోష్‌తో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి, మృతుల కుటుంబాలకు అండగా ఉండాలని వారికి సూచించారు. ఇదే ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న మరో విద్యార్థినికి అవసరమైన వైద్య సాయం అందించాలని కలెక్టర్‌ను, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. మృతుల కుటుంబాలకు మంత్రి సానుభూతి ప్రకటించారు. మరణించిన విద్యార్థినుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా పలువురు నేతలతో కలిసి ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతలకు డీపీఆర్ ఉందా? డీపీఆర్ లేకుండానే కొడంగల్ ఎత్తిపోతల పనులు ప్రారంభించారు. పోలవరంలో డయాఫ్రమ్ వాల్ కొట్టు-కుపోతే ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడలేదు? పోలవరానికి ఎందుకు పోలేదు? ఎందుకు నివేదిక ఇవ్వలేదు? ఎన్డీఎస్ఏ అనేది ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారింది. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు.

# కర్రెగుట్ట చుట్టూ మందు పాతరలు

### - ఆచితూచి అడుగేస్తున్న బలగాలు

**అక్షర వేదం/ములుగు,ఏప్రిల్29:** తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ఎనిమిది రోజులుగా కేంద్ర బలగాలు కర్రెగుట్ట అడవులను తమ ఆధీనంలోకి తీసుకొని మావోయిస్టుల కోసం అన్వేషిస్తున్నాయి. వేలాది కేంద్ర బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను నిరంతరంగా చేపడుతున్నాయి. సుమారు వెయ్యి మంది మావోయిస్టులు కర్రెగుట్టల్లోని సొరంగాలలో ఉన్నారనే సమాచారం మేరకు కూంబింగ్ బలగాలు ఆ దిశగా వేట కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారని చత్తీస్‌గఢ్ పోలీసులు ధ్రువీకరించారు. అయితే, కర్రెగుట్టల చుట్టూ మావోయిస్టులు భారీగా మందుపాతరలు అమర్చడంతో కూంబింగ్ ఆపరేషన్ ఆలస్యమవుతోందని తెలుస్తోంది. మావోయిస్టులు అమర్చిన సుమారు 100కు పైగా బాంబులను కేంద్ర బలగాలు నిర్వీర్యం చేసినట్లు- సమాచారం. మావో యిస్టులు బీరు బాంబులను సైతం అమర్చగా వాటిని చూసిన కేంద్ర బలగాలు ఆశ్చర్యం వ్యక్తం పరుస్తున్నట్లు- తెలుస్తోంది. కర్రెగుట్టల్లో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నట్లు- జోరుగా ప్రచారం జరుగుతుండటంతో కేంద్ర బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను మరింత ముమ్మరం చేశాయి. ఇదిలా ఉండగా కర్రెగుట్టల్లో కూంబింగ్ ఆపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు వేర్వేరు ప్రకటనలు విడుదల చేశాయి.

# ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు- కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు- వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహ త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు- తెలుస్తోంది. అంతేకాదు, వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోవైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ బుధవారం సమావేశం కానుంది. వారం రోజుల వ్యవధిలో భేటీ- కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్‌లోని ఐదుగురు సభ్యులతో పాటు- రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీ-లు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు- చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే, 2016లో ఉరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. అనంతరం 2019లో సీఆర్పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలో జరిగిన దాడి అనంతరం భారత సైన్యం సర్జికల్ స్ట్రయిక్స్ చేపట్టిన సంగతి తెలిసిందే.

# మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో ఆధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు

- సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతరకర పోస్టులు
- పాక్ నేతలు రీ ట్వీట్ చేయడం దేనికి సందేశం
- కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్29:** పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరిచి ప్రధానమంత్రిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దాయాది దేశంతో యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో.. బాధ్యతాయుత ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని విలువలకు తిలోదకాలిచ్చింది. పాకిస్తాన్, ఉగ్రవాదులు మాట్లాడుతున్న భాషలో.. మాట్లాడుతోంది. పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోందన్నారు. పాకిస్తాన్ మంత్రులు.. భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడితే, దానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెస్ నేతలు చేసిన ట్వీవట్లను పాకిస్తాన్ రీట్వీట్ చేయడం.. వీరిద్దరి మధ్య ఉన్న అక్రమ స్నేహబంధానికి అద్దం పడుతోంది. పహల్‌గామ్ ఘటన తర్వాత.. భారతీయుల రక్తం ఉడుకుతోంది. పాక్ కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సమయంలో ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, భారతీయ సైన్యానికి అండగా ఉండాల్సిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ పార్టీ.. ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతుండటం అత్యంత హేయమైనచర్య. ప్రధానమంత్రి చిత్రంలో తలను తొలగించి 'గాయబ్'అని పోస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న అసహనానికి నిదర్శనమని అన్నారు. ఈ సారి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మద్దతిచ్చాయి. మజ్లిస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. మజ్లిస్ పార్టీని ఎదిరించే సత్తా బీజేపీకే ఉందనే సంకేతాలు స్పష్టంగా హైదరాబాద్ ప్రజలకు ఇచ్చాం.. రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, మజ్లిస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో కంటే మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది.. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ లో అనేక సార్లు బాంబు బ్లాస్ట్ లు జరిగాయి.. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయి.. 370 రద్దు తర్వాత కశ్మీర్ అభివృద్ధి వైపుకు పయనిస్తుంది.. కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలో ఉన్న అంతర్గత శక్తులకు, పాకిస్తాన్ శక్తులకు ఏమాత్రం ఇష్టం లేదు.. శాంతి సమస్యతో ముందుకు వెళ్తున్న కశ్మీర్ ను చూసి పాకిస్తాన్ సహించలేకపోతుంది.. పెహల్గంలో హిందువులు, ముస్లింలను విభజించి, అతి కిరాతంగా కాల్చి చంపారు.. కశ్మీర్ సినిమాను నాడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకింది.. నేడు పెహల్గం ఘటన అదే కశ్మీర్ ఫైల్స్ సినిమాను తలపించింది.. పెహల్గం ఘటనను యావత్ దేశం వ్యతిరేకిస్తోంది.. దేశం శాంతి, సామరస్యంతో ఉండాలి.. ఉగ్ర శక్తులు భారతాన్ని ఏం చెయ్యలేవు.. భారత ప్రజలు ఐకమత్యంతో కలిసి ముందుకు నడవాలని మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

(మొదటి పేజీ తరువాయి)

లేదన్నారు. 'ఎన్‌డీఎస్‌ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమీషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ. 80వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే..ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని అన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదన్నారు. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో కేసీఆర్ ఏర్పాటు- చేసిన నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు. డీపీఆర్‌కు విరుద్ధంగా కేసీఆర్ ఎలా చెప్తే అలా నిర్మించేశారు. భారాస నేతల నిర్లక్ష్యం, కక్కుర్తి, అవినీతి వల్ల ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని ఉత్తమ్ మండిపడ్డారు. వజ్రోత్సవ సభలో ఏదేదో మాట్లాడిని కెసిఆర్ దీనిపై ఎందుకు నోరు మెదపలేదన్నారు. ఎన్‌డీఎస్‌ఏ అనేది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడింది. చట్టం చేసినప్పుడు భారాస ఎంపీలు మద్దతిచ్చారు. వివిధ అంశాల్లో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఈ బోర్డు ఏర్పాటైంది. తుమ్మడిహట్టి కాదని మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడమే ప్రధాన లోపమని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చింది. ఇవన్నీ మరచి బిఆర్ఎస్ నేతలు మాట్లాడడానికి సిగ్గుండాలని అన్నారు.

# దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

(మొదటి పేజీ తరువాయి)

అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు- తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్థకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్‌నగర్‌లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్ఏ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

# ఆపరేషన్ కగార్‌ని నిలిపివేయాలి

- ఆదివాసీల ప్రయోజనాలకు విఘాతం

కలిగించొద్దు: మంత్రి సీతక్క వెల్లడి

**అక్షర వేదం/వరంగల్,ఏప్రిల్29:** ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు.మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ, చత్తీస్‌గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటు-న్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీఎస్ కమిటీ- బృందం కలిసింది. కాగా.. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఎనిమిదవ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగుతోంది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టలపైకి భారీగా బలగాలు చేరుకుంటున్నాయి. కర్రెగుట్టలపై తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు- చేస్తున్నట్లు- సమాచారం. బేస్ క్యాంప్ కోసమే బలగాలు, ఆయుధ సామాగ్రిని హెలికాప్టర్ ద్వారా భద్రతా బలగాలు తరలిస్తున్నాయి. ఆపరేషన్ కర్రెగుట్టలపై కేంద్రం ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్ర బలగాలు, ఛత్తీస్‌గఢ్ బలగాలు గత వారం రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. ఆపరేషన్ కర్రెగుట్టలు నిలిపివేయాలని ఓ వైపు ప్రజాసంఘాలు, పౌరహక్కుల నేతలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి. అటు- మావోయిస్టులు కూడా ఇప్పటికే మూడు నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ కేంద్రం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అంతేకాకుండా కర్రెగుట్టలపై బేస్ క్యాంప్‌ను ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈరోజు ఒక్కరోజే వెంకటాపురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి కర్రెగుట్టలపైకి రెండు హెలికాప్టర్లు నాలుగు సార్లు అక్కడకు వెళ్లి బలగాలు, మందుగుండు సామాగ్రిని తరలించాయి. వడదెబ్బ కారణంగా 40 మంది జవాన్లు వెనక్కి వచ్చినప్పటికీ రెట్టింపు సంఖ్యలో బలగాలను చేరవేస్తూ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.



## ఉగ్ర దాడికి నిరసనగా పెద్దపల్లి బంద్ ప్రశాంతం..




**అక్షర వేదం/పెద్దపెల్లి:** కాశ్మీర్ రాష్ట్రంలో అనంతనాగు జిల్లా పహల్గాం గ్రామంలో సాధారణ పౌరులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 28 మంది పౌరులను హత్య చేసినారు అని అన్నారు. పెద్దపల్లి పట్టణ పట్టణ ప్రజలు పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ ఖండిస్తూ సంతాపం తెలియజేస్తున్నాం అని అన్నారు. అలాగే దాడిలో గాయపడ్డ వారిని త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం అని అన్నారు. ఈ దాడిలో నిరసనగా మంగళవారం రోజున ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో బందును నిర్వహించడం జరిగినది. వ్యాపార వర్గాలు కూడా లాక్ డౌన్ మాదిరిగా బందు నిర్వహించారు సోదర భావంతో శాంతియుతంగా జీవించే భారతదేశంలో తీవ్రవాదానికి స్థానం లేదు తీవ్రవాదాన్ని అణిచివేయాలని కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న మద్దతుగా మా చాంబర్ ఆఫ్ కామర్స్ నిలుస్తుందని కోరుచున్నాము పాకిస్తాన్ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని మా మనవి ఈ బందుకు సహకరించిన పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ లో ఉన్న వివిధ యూనియన్ సభ్యులకు ప్రతి షాప్ యజమానికి,కూరగాయల మార్కెట్ పెద్దపల్లి ఆటో ఓనర్లకు ఆటో యూనియన్ కు లారీ యజమానులకు,వ్యాన్ యజమానులకు మా చాంబర్ ఆఫ్ కామర్స్ లో చేరని మాకు సహకరించిన సంఘాలకు మా చాంబర్ ఆఫ్ కామర్స్ తరఫున మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపార, వాణిజ్య సంస్థలు, వివిధ సంఘాల నాయకులు, చాంబర్ ఆఫ్ కామర్స్ యూనియన్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 29:** రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 13 లక్షల 50వేలతో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, గ్రామంలో 15 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతుతెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని,ప్రభుత్వ స్కూల్ లో చదివిన ముఖ్యమంత్రికి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన పై పూర్తి అవగాహన ఉంది. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరిపోయే దుస్తులను మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారీకి ఒప్పందం చేశారు. సైన్స్ ల్యాబ్ ఏర్పాటు తో విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుంది. రాయికల్ మండలం లో బీటీ రోడ్ల కు నిధులు మంజూరు అయ్యాయి అని త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని ,పల్లె దవాఖానా ఏర్పాటుతో ప్రజలకు చేరువలో నాణ్యమైన వైద్యం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు


## వనపర్తి జిల్లాలో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యపై జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనికి వినతి

- అందజేసిన స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్



**అక్షర వేదం/వనపర్తి :** వనపర్తి పట్టణంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని తో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించిన వనపర్తి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యావ్యవస్థను వ్యాపారం చేస్తూ ప్రైవేటు ఉపాధ్యాయులను ప్రచార కార్యకర్తలుగా ముందస్తు అడ్మిషన్ల కోసం ఇళ్లు తిప్పుతున్న ఎందుకు స్పందించట్లేదని జిల్లా విద్యాశాఖ అధికారిని ప్రశ్నించారు. గ్రాడ్యుయేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తిచేసుకుని ఉపాధ్యాయులుగా సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన టీచర్లు మండుటెండలో సైతం కనీసం నైతిక విలువలు పాటించకుండా మహిళలను కూడా చూడకుండా ఇష్టానుసారంగాను అడ్మిషన్లు టార్గెట్లు ఇచ్చి ఉపాధ్యాయుని ఇబ్బందుల గురి చేస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రైవేటు ఉపాధ్యా యుల సమస్యల పైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు ఎందుకు స్పందించట్లేదు. ఎలక్షన్స్ సమయంలో ఆత్మీయ సమ్మేళనాలు పేరుతో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్నారు. హామీలు దేవుడెరుగు కనీసం మా ఆత్మగౌరవం దెబ్బతింటున్న పట్టించుకునే వాళ్ళు లేరని వారి గోడుడిని ఎల్లపుచ్చుకుంటున్నారు. విద్యావ్యవస్థలో మేము కూడా ఒక భాగమేనని భావితరాన్ని తీర్చితే బాధ్యత మాపై కూడా ఉందని తెలుపుతూ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘాలు బలోపేతం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల పైచిలుకు ప్రైవేటు ఉపాధ్యాయులు ఉన్నారని వారి సమస్య పైన మాట్లాడే నాయకులు లేరు. మేము కూడా ప్రభుత్వ గుర్తింపు పొందినటు వంటి సర్టిఫికెట్లు సాధించి ప్రభుత్వ గుర్తింపు పొందినటువంటి పాఠశాలలో ఉపాధ్యాయులుగా ఉన్నామని కనీసం రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం తో యాజమాన్యాలు ఉపాధ్యాయులపై పని భారం మోపుతున్నాయి. ప్రైవేటు ఉపాధ్యాయులకు మే నెలలో జీతాలు అందజేసే విధంగా ప్రవేట్ యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో చర్యలు చేపట్టాలని కోరారు. ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలపై విద్యార్థి సంఘాల నాయకులు కూడా మద్దతు ప్రకటించాల్సిన భాధ్యత తీసుకోవాలనీ కోరారు. తక్షణమే సంబంధిత మండల విద్యాధికారులకు ఆదేశాలు అందజేస్తామని డీఈవో తెలియజేశారు.

## ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయాలి



**అక్షర వేదం/భూపాలపల్లి : ఏప్రిల్ 29:** భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాశ్ రెడ్డి ఇనుముల వెంకట్రామిరెడ్డి కి తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని శాంతి చర్చలు జరపాలని కోరారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ దండకారణ్యం లో చతిస్గఢ్ రాష్ట్రం తెలంగాణ సరిహద్దు ప్రాంతం మైన ఆదివాసి ప్రాంతం కర్రెగుట్టలపై బాంబులు తుపాకి మోతలతో దద్దరిల్లుతున్నాయి ఆదివాసి జాతులను కనుమరుగై పోతుందని ఈ విషయాన్ని అధిష్టానం సీఎంతో సమావేశమై ఆపరేషన్ కగార్ ఎత్తివేసేలా మావోయిస్టుతో ఆదివాసులతో చర్చలు జరిపేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమైక్య దాసరి రమేష్తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకుడు దారకొండ సూర్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న లారీ ఒకరికి తీవ్ర గాయాలు



**అక్షర వేదం/పెద్దపల్లి:** పెద్దపల్లి పట్టణంలో కమాన్ ఎదురుగా గల రాజీవ్ రహదారి పై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పెద్దపల్లి మున్సిపల్ పారిశుద్ధ కార్మికుడు మల్లారపు కొమురయ్య అను వ్యక్తి ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా గోదావరిఖని నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి బైకును ఢీకొనగా కొమురయ్య కాలు విరిగింది. కొమురయ్యను మొదలు పెద్దపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. అక్కడ కూడా సరైన వైద్యం అందకపోవడంతో కరీంనగర్ లోని ప్రైవేటు హాస్పిటల్కు తరలించారు. లారీ నల్గొండలోని కోదాడకు చెందిందని బెల్లంపల్లి సమీపంలోని దేవపూర్ సిమెంట్ ఫ్యాక్టరీలో సిమెంటు లోడ్ తీసుకొని వరంగల్ కు వెళుతుందని మంగళవారం ఉదయం బైకు ను ఢీ కొట్టి డివైడర్ నుకూడా ఢీ కొట్టిందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పెద్దపల్లి పోలీసులు తెలిపారు.

## మంకీ ఫస్ట్ కుంగ్ - ఫు బ్లాక్ బెల్ట్ విభాగంలో 2న్డ్ డాన్ ‘ఎ ‘ గ్రేడ్ సాధించిన పోగుల రంగయ్య



**అక్షర వేదం/పెద్దపెల్లి:** ది మంకీ ఫస్ట్ కుంగ్ – ఫు సెల్ఫ్ డిఫెన్సె స్పోర్ట్స్ అకాడమీ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 26,27 రెండు రోజులు హైదరాబాద్ నాగోల్ లో ఇండియన్ గ్రాండ్ మాస్టర్ సిహెచ్ మధున్నయ్య (మదన్ కుమార్) ప్రెసిడెంట్,ఫౌండర్ అండ్ చీఫ్ ఎగ్జామినర్ నింజా ‘స్’డి’ డిగ్రీ అధ్యక్షతన కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలలో తెలంగాణ,మహారాష్ట్ర రెండు రాష్ట్రాల నుండి 30 మంది బ్లాక్ బెల్ట్ మాస్టర్లు హాజరు కావడం జరిగింది. ఈ విభాగంలో గ్రాండ్ మాస్టర్ మధునయ్య సార్ ఎగ్జామినిలో స్పారింగ్, కటాస్,కర్రసాము,నాన్ చాక్,తల్వార్ విభాగాలలో విన్యాసాలు సాధించిన మాస్టర్లకు వివిధ హోదాలలో బెల్టులు ప్రదానోత్సవం చేశారు. అందులో భాగంగా సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన పోగుల రంగయ్య బ్లాక్ బెల్ట్ విభాగంలో 2%అ౦% డాన్ ‘ఎ ‘ గ్రేడ్ సాధించారు. 1995 నుండి ప్రారంభమైన మార్షల్ ఆర్ట్ ప్రస్తావన అంచలంచెలుగా ఎదుగుతూ విజయాలు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పోగుల రంగయ్య సంతోషం వ్యక్తం చేస్తూ,బ్లాక్ బెల్ట్ 2 డాన్ ‘ఎ ‘ గ్రేడ్ అందించిన ఇండియన్ గ్రాండ్ మాస్టర్ సిహెచ్ మధునయ్యకి,సంస్థ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అలుగునూరి రాజారావు(అడ్వకేట్)కి,వైస్ ప్రెసిడెంట్ సంకె రవీందర్ కి,జాయింట్ సెక్రటరీ బచ్చాల అంజన్నకి,ట్రెజరరీ అసాది పురుషోత్తం,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ సీహెచ్.సుధాకర్ మధుకర్,మానుపాటి రాజయ్య,పి.మహేంద్రనాథ్ కుమార్ యాదవ్,డి.నర్సయ్య కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మరక్షణ కోసం ఉపయోగపడే మార్షల్ ఆర్ట్ పై ఆసక్తి ఉన్న పేద విద్యార్థిని విద్యార్థులకు తన శక్తి మేరకు ఉచిశిక్షణ అందిస్తానని తెలియజేశారు.

## భూభారతి చట్టంతో రైతులకు మేలు: ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 29:** భూభారతి చట్టంతో ఎంతోమంది రైతులకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు,రాయికల్ పట్టణ పద్మశాలి సంఘ భవనం లో నూతన అర్ ఓ అర్ చట్టం 2025 భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమం లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం రాయికల్ పట్టణ,మండలానికి చెందిన లబ్దిదారులకు 60 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 17 లక్షల50వేల రూపాయల విలువగల చెక్కులను,14మందికి కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 14 లక్షల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారుఅంతకుముందు మార్కండేయ దేవాలయం లో స్వామి వారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భూభారతి తో రైతులకు సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కరించే అవకాశం ఉందని గ్రామ స్థాయిలోనే భూభారతి చట్టం అమలు అయ్యేవిదంగా చూడాలి..అసైన్డ్ భూములు,అటవి భూముల విషయం లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ భూమి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని , భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు. చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. ఆర్డీవోమధుసూదన్, ఎంపీడీవో చిరంజీవి,ఎమ్మార్వో ఖయ్యుం, పిఎసిఎస్ ఛైర్మెన్ లు ఏనుగు మల్లారెడ్డి, రాజలింగం,ముత్యం రెడ్డి,రాజిరెడ్డి, ఎంపీవో సుష్మా, ఏఓముక్తేశ్వర్, మోర హనుమండ్లు, కోల శ్రీనివాస్,అచ్యుత్ రావు,రవీందర్ రావు,రవీందర్ రెడ్డి,మోహన్,శ్రీనివాస్ గౌడ్,ముకీద్,అనుపురం శ్రీనివాస్,గంగారెడ్డి,రాయికల్ పట్టణ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ చనిపోతూ ఆరుగురికి ప్రాణదానం..



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జిల్లా:** ఉండవెల్లి మండలం.. బొంకూర్ గ్రామానికి చెందిన నర్స బాయ్ అనే మహిళ.. ప్రమాదవ శాత్తు క్రిందపడి చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ గురైన మహిళ.. అవయవ దానానికి ఒప్పుకున్న కుటుంబ సభ్యులు.. అవయవ దానం చేసిన మహిళకు ఘనంగా వీడ్కోలు పలికిన కర్నూల్ లోని కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది..నర్సా బాయ్ అవయలనుఆపదలో ఉన్న ఆరు మందికి దానం.. నర్సా బాయ్ అంతక్రియలకు భారీగా వైకుంఠ వాహనానికి పూలమాలలో అలంకరించిఅంతిమయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న గ్రామస్తులు...

## మల్దకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**అక్షర వేదం/మల్దకల్ :ఏప్రిల్ 29:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్దకల్ గ్రామానికి నిర్దేశించిన 63 ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనలో బాగంగా అట్టి అర్హులైన వారిని గుర్తించడానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి మల్దకల్ ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి మరియు పంచాయితీ సెక్రెటరీ తిరుమలయ్య మరియు మిగతా మండలానికి సంబందించిన గ్రామాలలో మండల ప్రత్యేక అధికారి శ్రీమతి సంగీతలక్ష్మి గారు మరియు ఎంపీ ఓ రాజశేఖర్ గారు గ్రామపంచాయతీ ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది

## యూనివర్సిటీ ఇన్నోవేషన్ విజేతలను ప్రకటించిన బోయింగ్



**హైదరాబాద్, ఏప్రిల్ 29 (అక్షర వేదం) :** యూనివర్సిటీ విద్యార్థులు ప్రాథమిక దశలో ఉన్న స్టార్టప్ వాణిజ్యవేత్తలతో కూడిన ఏడు బృందాలు బోయింగ్ యూనివర్సిటీ ఇన్నోవేషన్ లీడర్షిప్ డెవలప్మెంట్(బిల్డ్) పోటీ నాలుగో ఎడిషన్ 2024-25లో విజేతలుగా నిలిచినట్లు బోయింగ్ ఇండియా అండ్ సౌత్ ఏషియా ప్రెసిడెంట్ సలీల్ గుప్తే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ థ్రస్ట్ వర్క్ డైనెటిక్స్, నెక్సస్ పవర్, ఎక్స్ ట్రీవ్ ఇన్నోవేషన్స్, క్వాలివన్ టెక్నాలజీస్, రాఫా బయోనిక్స్, హైప్రిక్స్ ఏవియేషన్, త్రిశూల్ స్పేస్ జట్లు విజేతలుగా నిలిచాయని తెలిపారు. ఏరోస్పేస్, డిఫెన్స్, టెక్నాలజీ, సోషల్ ఇంపాక్ట్, సస్టెయినబిలిటీ రంగాల్లో తమ ఆలోచనలను స్పాన్సర్ చేసే ఈ విజేత జట్లకు రూ.10 లక్షల ఆర్థిక గ్రాంట్ లభిస్తుందన్నారు.

## వైద్యానికి ఆర్థిక సహాయం అందజేసిన జయశంకర్ ఫౌండేషన్

**అక్షర వేదం/ రేగొండ, ఏప్రిల్ 29 :** జయశంకర్ భూపాలపల్లి రేగొండ మండల కేంద్రంలోని పేద కుటుంబానికి చెందిన కూరాకుల వెంకటేష్ మొబైల్ షాప్ లో పని చేసుకుంటూ అతని భార్య పిల్లల్ని పోషించుకుంటున్నాడు ఇటీవల బైక్ పై వెళుతుండగా ప్రమాదవశత్తు కార్ యాక్సిడెంట్ కావడంతో అతనిని వెంటనే హనుమకొండ గార్డెన్ హాస్పిటల్ లో అడ్మిట్ చేయడం జరిగింది పేద కుటుంబం మైన పరిస్థితి లో వారు జయశంకర్ ఫౌండేషన్ వాళ్ళని ఆశ్రయించారు విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ వెంటనే హాస్పిటల్ కి వెళ్లి వారి కుటుంబాన్ని పరమర్శించి వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వెంకటేష్ కి మనోధైర్యాన్ని కల్పించారు. డాక్టర్లతో మాట్లాడి అతనికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు ఫౌండేషన్ రేగొండ మండల ఇన్చార్జి ఆకుల ప్రతాప్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి, మరియు తదితర సభ్యులు పాల్గొన్నారు.



# ఉద్యమ ఆకాంక్షలే జన సమితి లక్ష్యం.....

● ఘనంగా జన సమితి పార్టీ ఏడవ ఆవిర్భావ వేడుకలు: యంఏ ఖాదర్ పాష..



అక్షర వేదం/వనపర్తి : మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో జన సమితి జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు యంఏ.ఖాదర్ పాష... ఈ సందర్భంగా ఖాదర్ పాష. మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాదనే తమ ముందున్న తక్షణ కర్తవ్యం అని జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. ఏడు సంవత్సరాల కాలంలో ఎన్నో అద్భుత విజయాలను సాధించిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చడానికి అహర్నిశలు కృషి చేసిందని అన్నారు. నిరుద్యోగ సమస్యపై, రైతాంగ సమస్యపై, ఆర్టీసీ సమస్యలపై, ఆదివాసీల సమస్యలపై పోరాడుతూనే ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం శ్రమించిందని అన్నారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతున్న నియంతృత్వ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి ప్రజలను చైతన్యం చేసిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ ఉద్యమ ఆకాంక్షల సాధనకు కృషి చేస్తుందని ఖాదర్ పాష వెల్లడించారు. ఈ జన సమితి పార్టీ ఏడవ ఆవిర్భావ వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయని అన్నారు.కార్యక్రమంలో యండి. షఫీ మైనార్టీ జిల్లా నాయకులు. పిక్కిలి బాలయ్య మండల అధ్యక్షులుశాంతారామ్ నాయక్. కె వినోద్ కుమార్.మైనుద్దీన్ సాబ్. జన సమితి జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ పుష్కరాల పనులని పరిశీలన చేసిన అధికారులు



అక్షర వేదం/కాళేశ్వరం : సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, ఈఓ కార్యాలయంలో పనులు పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పోలీస్,దేవాదాయ, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ డబ్ల్యూఎస్, పీఆర్, రవాణా, వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ విఐపి ఘాట్ వద్ద టెంట్ సిటీ, ఎగ్జిబిషన్, ఫుడ్ కోర్టు, స్టాళ్లు, కిడ్స్ జోన్, ఏర్పాటు చేయుటకు మార్కింగ్ చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. విఐపి ఘాట్ రహదారి నిర్మాణానికి మార్కింగ్ చేయాలన్నారు. జాయ్ రైడ్ చేసేందుకు కౌంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రత్యేక ఘాట్లు, తాత్కాలిక వసతి కేంద్రాలు, ఆరోగ్య శిబిరాలు, తాగునీటి ఏర్పాట్లు, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఈ పుష్కరాలలో ప్రత్యేకంగా ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు స్టేజి ఏర్పాట్లు, విద్యుద్దీకరణ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రవచన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖల అధికారులు సంయుక్తంగా పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి విద్యుద్దీకరణ చేయాలని సూచించారు.విధులు నిర్వహించే సిబ్బందికి నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, పార్కింగ్, ఆర్టీసీ ప్రదేశాల్లో సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని తెలిపారు. భక్తులు నదిలోకి వెళ్ళడానికి అనువుగా చలువ పందిళ్ల ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హూర్ నాయక్, దేవాదాయ శాఖ ఎస్ ఈ కనక దుర్గా ప్రసాద్, డిపిఓ నారాయణ రావు, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధు సూదన్, ఇరిగేషన్, పంచాయతి రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈలు తిరుపతి రావు, వెంకటేశ్వర్లు, నళిని, ఆబ్కారీ ఈఎస్ శ్రీనివాస్, కాటారం డిఎస్పీ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో భార్యభర్తల అరెస్ట్...

● వివరాలు తెలిపిన పెద్దపల్లి ఏసిపి కృష్ణ



అక్షర వేదం/పెద్దపల్లి జిల్లా (ప్రతినిధి) ఏప్రిల్ 29: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో ఈ నెల 28న జరిగిన పోలం కుమార్ హత్య కేసులో ఇద్దరు నిందితులను పెద్దపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ వెల్లడిరచారు. ఈ హత్య కేసులో దొంగతుర్తి గ్రామానికి చెందిన భార్యభర్తలు వేల్పుల సంతోష్, వేల్పుల శైలజలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పోలం కుమార్ ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడని, గత కొన్ని రోజులుగా మృతుడు శైలజలు సన్నిహితంగా ఉండడంతో శైలజ ఫోన్ ద్వారా వారిరువురు ఫోన్లో మాట్లాడుకుంటున్నారని గుర్తించిన సంతోష్ వారి మధ్య అక్రమ సంబంధం ఉందని భావించి అతని భార్య శైలజను మందలించగా ఆమె అతనికి భయపడి కుమార్ తన వెంట పడుతున్నాడని తెలిపిందని, అప్పటి నుండి మృతుడైన కుమార్కు దూరంగా ఉంటుందని, సంతోష్ తన భార్య జోలికి వస్తే బాగుండదని కుమార్ను కుడా బెదిరించాడని తెలిపారు. ఈ క్రమంలో మృతుడు తనకు శైలజకు మధ్య సంబంధం ఉందని వారి బంధువులతో చేపుతున్నాడని, అతను శైలజకు ఫోన్ చేస్తున్నాడని కోపం పెంచుకున్న నిందితులు అతడిని చంపితే గాని వారి సమస్యకు పరిష్కారం ఉండదని, లేకుంటే బంధువుల మధ్య పరువు పోతుందని భావించారని, ఈ క్రమంలో పథకం ప్రకారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ వద్దకు రప్పించారని తెలిపారు. సంతోష్ మృతుడైన కుమార్తో గొడవపడి అతడిని చంపే ఉద్దేశంతో తను తెచ్చుకొన్న కత్తితో కుమార్ మెడపై మొదటగా పొడవగా, శైలజ అతడి చేతులు పట్టుకోగా సంతోష్ కత్తితో కుమార్ మేడపై, చాతిపై, మొకంపై పొడిచాడని, అతను తప్పించుకునే క్రమంలో శైలజకు కత్తి పిడి వుడగా సంతోష్లకు కూడా చేతికి గాయాలయ్యాని తెలిపారు. ఆతర్వాత సంతోష్ మృతుడైన కుమార్ను క్రింద పడేసి పెన్తో చాతిపై, పొట్ట భాగంలో పొడిచాడని, ఆతర్వాత సంతోష్, క్రింద పడి ఉన్న కుమార్ పొట్టపై, మేడపై కాళ్ళు పెట్టి నిల్చొని ఉండగా ఆ దగ్గర్లో ఉన్నవారు ఫోన్లో వీడియో తీస్తుండగా అది గమనించి మృతుడు చనిపోయినాడని భావించిన సంతోష్ తన భార్యతో కలిసి అక్కడి నుండి పారిపోయారని తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం పెద్దపల్లి సిఐ కె.ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి దొంగతుర్తి కి వెళ్లి నిందుతులను వారి ఇంటి వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందుతుల వద్ద నుంచి నేరం చేసేందుకు ఉపయోగించిన కత్తి, రక్తం మరకలు గల బట్టలు, రెండు మొబైల్ ఫోన్స్ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# రాహుల్ గాంధీ చేతుల మీదుగా ప్రారంభించిన విశాకా ఇండస్ట్రీస్ యొక్క ఆటమ్ సోలార్ రూఫ్, ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు,ఆటమ్ ఈ-బైక్ ప్రారంభం



అక్షర వేదం/పెద్దపెల్లి: పునరుత్పాదక ఇంధన రంగాన్ని పురోగమింపజేసే దిశగా,రాహుల్ గాంధీ నేడు రాయ్బరేలీలో విశాకా ఇండస్ట్రీస్ రూపొందించిన ఆటమ్ సోలార్ రూఫ్ ను అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం భారతదేశంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని,గ్రీన్ మోబిలిటీ పరిష్కారాలను వేగవంతం చేసే దిశగా ఒక కీలక ముందడుగు.ఈ ప్రారంభ వేడుకలో,ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు,ఆటమ్ ఈ-బైక్లను కూడా ప్రారంభించారు.ఈ ఆవిష్కారాలు విశాకా ఇండస్ట్రీస్ యొక్క పర్యావరణ అనుకూలమైన,ఆవిష్కరణాత్మక దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు:డా.వివేక్ చెన్నూర్,ఎమ్మెల్యే సరోజ గడ్డం,కారెస్పాండెంట్,డా.బి.ఆర్.అంబేద్కర్ విద్యాసంస్థలు,వంశీ గడ్డం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు,విశాకా ఇండస్ట్రీస్ జేఎండి

# కాశీమోని శ్యామ్ రావు ముదిరాజ్‌కు ఉగాది శ్రమశక్తి అవార్డు-25



హైదరాబాద్, ఏప్రిల్ 29 (అక్షర వేదం) : గత 25 ఏళ్లుగా పాతబస్తీ సంక్షేమ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న ఛత్రినాక ఉప్పుగూడ నివాసి, ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు కాశమొని శ్యామ్ రావు ముదిరాజ్ కు ఉగాది శ్రమశక్తి అవార్డు-25 కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ మాజీ అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మంగళవారం రవీంద్రభారతిలో తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాలుగో వార్షికోత్సవ ఉత్సవాలు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేశారు. రాష్ట్రం నుంచి వివిధ జిల్లాలలో ప్రజా సంక్షేమం, వివిధ రంగాలలో కృషి చేసిన వారికి అవార్డులు ప్రధానం చేశారు. గత 25 ఏళ్లుగా డ్రైనేజీ పైపులు వేయించడం, వీధి దీపాలు రోడ్లను, నల్ల కనెక్షన్లను, స్మశాన వాటికల్లో హెడ్ లైట్స్, నల్ల తదితర రోడ్డు పనులను జిహెచ్ఎంసి నిధుల ద్వారా పాతబస్తీ అభివృద్ధిలో వివిధ ప్రాంతాలలో మంజూరు చేయించి అందరి మన్నలను పొందారు. గతంలో మదర్ థెరిసా స్మారక అవార్డు, మహాత్మాగాంధీ సేవ రత్న పురస్కార్ తో పాటు ఎన్నో అవార్డులను వివిధ సంస్థల ద్వారా అందుకున్నారు. సంస్థ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆరే కటిక కార్వాన్ డివిజన్ నాయకులు బి.సూర్య, సంఘ సేవకులు జి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

# నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వెంకట్‌ను పరామర్శించిన ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



అక్షర వేదం /వనపర్తి : వనపర్తి మండలం రాజపేట గ్రామానికి చెందిన వెంకట్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురి అయ్యి నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి వెంకట్ ను పరామర్శించారు. ఆరోగ్యం నిలకడగా మెరుగుపడుతుందని ధైర్యంగా ఉండాలని వెంకట్ కు మనోధైర్యం చెప్పారు. డాక్టర్లతో మాట్లాడి వెంకట్ ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు

# యాక్సిడెంట్లు అన్ని ప్రభుత్వ హత్యలే....

● పౌరా హక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్





అక్షర వేదం/ మల్దకల్ ,ఏప్రిల్ 29: యాక్సిడెంట్లు అన్ని ప్రభుత్వ హత్యలేనని, మంగళవారం గద్వాల కేంద్రంలో మృతి చెందిన నర్సింగ్ విద్యార్థినీలకుకోటి రూపాయలు, వారి కుటుంబంలో ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని పౌరా హక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్ అన్నారు. పైకి దూసుకొచ్చిన బొలెరో వాహనంఇద్దరు నర్సింగ్ విద్యార్థినిలు అక్కడికక్కడే మృతి చెందారు.జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత ఎస్పీఆఫీసుల కొత్త హౌసింగ్ బోర్డ్ టర్నింగ్ బస్ స్టాప్ దగ్గర ఆటోల కోసం బస్సు కోసం హాస్టల్ కు వెళ్లేందుకు ఆగి ఉన్న నర్సింగ్ విద్యార్థినిల పైకి బొలెరో వాహనం దూసుకు రావడంతో మహేశ్వరి,మనిషా శ్రీ ఇద్దరు నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలు అక్కడికక్కడే మృతి చెందారు.మరో ఇద్దరు విద్యార్థినీలకు తీవ్ర గాయాలు అయ్యాయి ఆ అమ్మాయిల పరిస్థితి విషమంగా ఉన్నట్లు గాయపడిన వారికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని జిల్లా పోలీసు యంత్రాంగం, ఆర్టీవో, జిల్లా పరిపాలన అధికారులు విఫలమయ్యారని, యాక్సిడెంట్లు జరిగినప్పుడే పోలీసులు, ఆర్టీవో అధికారులు, ప్రజా ప్రతినిధులు జిల్లా ఉన్నతమైన అధికారులు హాల్ సెల్ సృష్టించి తర్వాత పట్టించుకోవడంలేదని, బొలెరో వాహన డ్రైవర్లు మద్యమం సేవించి మితిమీరిగా వాహనాలను నడుపుతున్న అధికార యంత్రాంగం పట్టి పట్టనట్లు వ్యవహరించడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాహనాలను నియంత్రించాలని ఈ సందర్భంగా మరణించిన విద్యార్థినిల ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, మృతి చెందిన కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇట్లుఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్ అన్నారు.

# నిలిచి వున్న నర్సింగ్ విద్యార్థులను బోలేరా వాహనం డికొని ఇద్దరు మృతి





అక్షర వేదం/జోగులాంబ గద్వాల :ఏప్రిల్ 29: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని కొత్త హౌసింగ్ బోర్డు టర్నింగ్ పాయింట్ దగ్గర నిలిచి వున్న నర్సింగ్ విద్యార్థులను బోలేరా వాహనం డికొని ఇద్దరు మృతి, మరీ కొందరి విద్యుర్థులకు గాయలు చికిత్స కోసం ఆసుపత్రికి తరలింపు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి గారి సతీమణి బండ్ల జ్యోతి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశించారు. అనంతరం నర్సింగ్ కళాశాల విద్యార్థిల ను ఓదార్చారు

# ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డు ఎక్కిన రైతులు



అక్షర వేదం/కాటారం : ఏప్రిల్ 29 : మండలం రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధి ఐకెపి సెంటర్లో వరి ధాన్యాం పోసి ఇప్పటికీ చాలా రోజులు అవుతున్న ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ధాన్యాన్ని కనుగొనుగోలు చేస్తలేరని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో రైతులు మాట్లాడుతూ మొన్న కురిసిన వర్షానికి వడ్లు తడిసి మొలకలు కూడా వచ్చాయని వారు తెలియజేశారు. మేము కష్టం చేసిన దానికి ఫలితం రావాలంటే ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతుల ఆవేదనను ప్రభుత్వం గుర్తించి వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకోవాలని రోడ్లపై ధర్నాలు చేయడం జరిగింది. ఈ మైదం మొగిలి, తూటి మనోహర్, దోమ తిరుపతి, జనగాం రాజబాబు, గట్టు మల్లేష్ బూడిదపల్లి, రేగులాగూడెం, దేవరాంపల్లి రైతులు పాల్గొనడం జరిగింది.

# ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం

అక్షర వేదం/భూపాలపల్లి : తక్కళ్ళపల్లి శ్రీరాంరావు విధుల నిర్వహణలో నిబద్ధత, సేవాభావంతో సేవలు అందించారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్న సందర్భంగా ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గజమాలతో సత్కరించారు. శ్రీరాం రావు కలెక్టరేట్ లో హెచ్ సెక్షన్ పర్యవేక్షకులుగా (తహసిల్దార్) విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సుదీర్ఘ కాలం రెవెన్యూ శాఖలో వివిధ హోదాలలో విధులు నిర్వహించారని శ్రీరాం రావు సేవలు అభినందించి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, కలెక్టరేట్ ఏఓ ఖాజా.మోహినుద్దీన్, అబ్బాస్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి

- భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



**అక్షర వేదం/నల్గొండ శాలిగౌరారం,ఏప్రిల్ 29:** భూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లో భూ సమస్యలకు పరిష్కారం లేదని, అలాంటిది భూ భారతిలో రైతుల భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఇందుకుగాను అధికారులే భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాలకు వస్తారని, రైతులు వారికున్న భూ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు.భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా ,శాలి గౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ధరణిలో సమస్యలు పరిష్కరించేందుకు అధికారులకు కూడా అవకాశం ఉండేది కాదని, భూ భారతిలో సమస్యలను పరిష్కరించే అధికారం తహసిల్దార్ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు ఇవ్వడం జరిగిందని, 80 శాతం సమస్యలు తహసిల్దార్ వద్దనే పరిష్కారం అవుతాయని ఎం పి అన్నారు. ప్రజా ప్రభుత్వమని, రైతు భరోసా, సన్న బియ్యం, రైతు రుణ మాఫీ , భూ భారతి వంటి అనేక ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.నల్గొండ జిల్లా కలెక్టర్, ఆర్డీవో, భూభారతి చట్టం పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు శంకర్ రెడ్డి ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మురళి, వైస్ చైర్మన్ నరసింహ, మహేందర్ రెడ్డి తదితరులు మాట్లాడారు.ఎంపీడీవో జ్యోతి, ఇతర మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

# బోలేరా వాహనం డికొని ఇద్దరు విద్యార్థినులు మృతి

- మరీ కొందరికి గాయలు ఆస్పత్రికి తరలింపు..
- పరామార్శించిన జిల్లా అధికారులు..!!





**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** గద్వాల జిల్లా కేంద్రంలోని కొత్త హౌసింగ్ బోర్డు టర్నింగ్ పాయింట్ దగ్గర మంగళవారం నిలిచి వున్న నర్సింగ్ విద్యార్థులను బోలేరా వాహనం డి కొన్ని ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు, మరీ కొందరికి గాయలు అయ్యాయి.చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు మృతుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, జిల్లా కలెక్టర్ సంతోష్ పరామర్శించారు క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు తెలిపారు.రోడ్డుప్రమాదంలో విద్యార్థుల అకాలమరణం కలిచివేసిందని వారు తెలిపారు.బాధితులను పరామర్శించి విచారం వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రంలోని కొత్త హౌసింగ్ బోర్డు వద్ద బొలెరో వాహనం విద్యార్థులపై దూసుకెళ్లిన ఈ దుర్ఘటనలో నర్సింగ్ కాలేజీకి చెందిన ఇద్దరు విద్యార్థినులు.. నారాయణపేట జిల్లాకు చెందిన మహేశ్వరి (20), వనపర్తి జిల్లాకు చెందిన మనీషా శ్రీ (20) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో ప్రణతి (20) భువనగిరి,చరణ్ భూపాల్ (14) సంగారెడ్డి,నితిన్ గోపాల్ (10), మంగళ్ (32), వెంకటేష్ (45) గద్వాల%-%వారు గాయపడ్డారు.ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తక్షణమే స్పందించి,గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతుల పార్థీవ దేహాలను సందర్శించి,చికిత్స పొందుతున్న గాయపడిన విద్యార్థులను,ఇతర బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యా అధికారులను ఆదేశించారు.ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారి దామోదర్ రాజనర్సింహ తో ఫోన్ ద్వారా సంప్రదించి పరిస్థితిని వివరించారు.ఈ ఘటనపై కలెక్టర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు,ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి,నిర్లక్ష్యం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

# నర్సింగ్ విద్యార్థినుల మృతి పట్ల డీకే అరుణమ్మ దిగ్భ్రాంతి

- గద్వాల ఆక్సిడెంట్ ఘటనపై ఢిల్లీలో స్పందించిన ఎంపి డికే. అరుణ
- నర్సింగ్ విద్యార్థినుల మృతిపై డీకే అరుణమ్మ దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- ఈ ఘటన చాలా బాధాకరణం
- ఈ యాక్సిడెంట్ విషయం నన్ను ఎంతగానో కలిచివేసింది - డీకే అరుణ



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.రోడ్డుపై నిలబడి ఉన్న నర్సింగ్ విద్యార్థినులపైకి దూసుకెళ్లిన బొల్లేరో వాహనం.ఇద్దరు విద్యార్థినులు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు .కొత్త హౌజింగ్ బోర్డు మూల మలుపువద్ద ఘటన .విషయం తెలిసిన వెంటనే స్థానిక అధికారులతో ఢిల్లీ నుంచి ఫోన్ లో మాట్లాడి ఆరా తీసిన ఎంపీ డీకే అరుణ.బాధ్యులపై కఠినంగా శిక్షించాలని ఆదేశం క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచన

# గడపగడపకు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ నినాదం

- కష్టకాలంలో పార్టీకి పనిచేసిన వారికే ప్రాధాన్యత: ఎమ్మెల్యే



**అక్షర వేదం/వనపర్తి:** గాంధీ అహింసవాదాన్ని అంబేద్కర్ ఆశయ సాధనను రాజ్యాంగ పీఠికను పరిరక్షించుకునే అవసరం ఎంతైనా ఉందని భావించి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్కార్యక్రమం గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాల్సినలిఅవసరం ఎంత ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి పట్టణంలోని ఆర్ జి గార్డెన్లో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు పార్లమెంట్ సాక్షిగా జై భీమ్ అన్న పదాన్ని అవమానపరుస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు జై బాబు,జై భీమ్, జై సంవిధాన్ రాష్ట్ర సమన్వయకర్త కీర్తిశేషులు గద్దర్ అన్నగారి కుమార్తె వెన్నెలమ్మ గారి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే సూచించారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని ఎవరు ఎలాంటి నిరాశ నిస్పృహలకు లోను కాకూడదని ఎమ్మెల్యే సూచించారుకుటుంబ పార్టీలో ఉన్న చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి పోతుంటాయి కానీ కాంగ్రెస్ పార్టీ కుటుంబం అంతా ఒక్కటేనని ఆయన పేర్కొన్నారుసోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీపై విషప్రచారం చేసే వారికి బుద్ధి చెబుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి పథకాలను ఇంటింటికి చేరవెయ్యాలని ఎమ్మెల్యే సూచించారువిద్యాపరంగా, వైద్యం పరంగా, సాగునీటిపరంగా, తాగునీటిపరంగా, వ్యవసాయపరంగా రుణమాఫీ, రైతు భరోసా, రైతు బోనస్, రోడ్ల నిర్మాణం పరంగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు లాంటి అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారుధరణి పోర్టల్తో అందిన కాడికి భూ కబ్జాలు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంతో ప్రతి రైతు సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు వనపర్తి నియోజకవర్గంలో ఒకేరోజు 1000 కోట్ల పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టామని మరికొద్ది రోజుల్లోనే మరో వెయ్యి కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నియోజకవర్గానికి తీసుకురాబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు నిరుపేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ అహర్నిశలు పనిచేస్తుందని రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని ఆయన కోరారు అనంతరం సభ ప్రాంగణం నుంచి భగీరథ చౌరస్తా మీదుగా వివేకానంద చౌరస్తా మీదుగా రాజీవ్ గాంధీ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు వారు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం భారీ ర్యాలీని నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించారు టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమ సమన్వయకర్త వెన్నెలమ్మజాన్ మొహమ్మద్ నసీర్ సంజీవ్ ముదిరాజ్ గౌరీ సతీష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్ని మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# నర్సింగ్ విద్యార్థినిల కుటుంబాలని ప్రభుత్వం ఆదుకోవాలి



**అక్షర వేదం/జోగులంబ గద్వాల:** నర్సింగ్ విద్యార్థినిల కుటుంబాలను ఆదుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసిన.గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి గౌరవ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా కి మరియు జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు కి సంఘటన విషయాలను ఫోన్లో వివరించి కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరిన శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి గల కారణాలను విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. జి ఓ ఎం ఎస్ ఎన్ గద్వాల పట్టణంలోని నర్సింగ్ విద్యార్థినీలు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థినిలు మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఎమ్మెల్యే హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ప్రమాదాన్ని వెంటనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఫోన్ ద్వారా సంఘటనకు సంబందించిన వివరాలను వివరించారు. అలాగే విద్యార్థినీల కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేయగా స్పందించిన గౌరవ ముఖ్యమంత్రి మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని, అలాగే మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన విద్యార్థినికి ప్రభుత్వపరంగా మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అలాగే జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణా.

# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవాలు



**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 29:** గోదావరిఖని పట్టణంలోని జగద్గురు శ్రీ మద్విరాట్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 332వ ఆరాధనా-గురుపూజా, భజనసప్తాహ మహోత్సవాలు బుధ వారం నుండి వారం రోజులపాటు నిర్వహించనున్నామని మంగళవారం దేవాలయ ట్రస్ట్ చైర్మన్ మామిడి పల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శి కజాంపురం ప్రభాకర్ చారి, ఉత్సవ కమిటీ కన్వీనర్ మామి డిపల్లి శ్రీధర్, కోశాధికారి కాజంపురం సుధాకర్ ఆలయ కమిటీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పవిత్ర ఆరాధనోత్సవాలలో భాగంగా సర్వజనుల హితం కోరి ప్రతి రోజుశ్రీ మన్నారాయణావతారులైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారిచే తెలుపబడిన 'ఓం హ్రీం క్లీం శ్రీం శివాయ బ్రహ్మణే నమః అను పెద్ద మంత్రముతో 12332 ఆజ్యాహుతులచే 8రోజుల పాటు ద్వాదశాక్షరీ మహా మంత్ర యజ్ఞం' ప్రతి రోజు ఉ" 9గం " నుండి సా "6-30 గం" వరకు నిర్వహించబడునని తెలిపారు.నక్షత్ర హారతి తీర్థ, ప్రసాధ వితరణ, అన్న ప్రసాధ వితరణ దాతల సహకారముతో ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.





# ఇంజనీరింగ్ సీట్లు ఇప్పిస్తామని నమ్మించి మోసం చేసిన వ్యక్తులు అరెస్ట్

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, ఏప్రిల్ 29:** రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు సంబంధించి మరిపెడ, మహబూబాబాద్, బానోత్ రవి, ఎల్ బి నగర్ కు చెందిన తేజవత్ మంగిలాల్ వ్యక్తులు పీర్జాదిగూడ కు చెందిన మాచర్ల రాము, బాగు స్వామి, చిర్రగోనె నరేష్ వాళ్ళ కుమారులకు మేనేజ్ మెంట్ కోటాలో ఇంజనీరింగ్ సీట్ లు ఇప్పిస్తామని నమ్మించి, ఫేక్ ప్రొవిజనల్ అలాట్ మెంట్ ఆర్డర్ లను తయారు చేసి వాటిని నిజమైన ప్రొవిజనల్ అలాట్ మెంట్ ఆర్డర్ గా వారికి చూపించి నమ్మించాడు. సుమారు 6.5 లక్షల రూపాయలు తీసుకోగా, మాచర్ల రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి సోమవారం నాడు ఉదయం 10.00 గంటల సమయంలో పీర్జాదిగూడ కమాన్ దగ్గర ఉన్న బానోత్ రవి, తేజవత్ మంగిలాల్ అను వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించడం జరిగినది.వీరికి సహాయం చేసిన సత్యనారాయణ పరారీలోఉన్నాడని సీఐ గోవింద్ రెడ్డి తెలిపారు.

# గౌడ కులస్తుల సహకారంతో శ్రీ వైద్య పౌండేషన్ ఉచిత వైద్య శిబిరం



**అక్షర వేదం/ముత్తారం :** మండలంలోని ఓడేడు గ్రామంలో కంటి కి టార్చ్ లైట్ ఎగ్జామినేషన్ అధునాథ ఆటో రిఫ్రాక్టమీటర్ తో కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలు పటేల్ ఐ కేర్ మంథని వ్యవస్థాపకులు బుద్ధార్థి సతీష్ కుమార్ సౌజన్యంతో, కేటరాక్ట్, తెరిజియం రెటీనా, కార్నియా, స్వింట్, గ్లకోమా, అబ్లియోపియా మరియు మయోపియా, హైపర్ మెట్రోపియా ప్రెస్ బయోపి కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించడం జరిగింది. మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత గుండె సంబంధం ( ఇ సి జి), బీపీ, బ్లడ్ ప్రెస్సర్, మధుమేహ పరీక్షలు బ్లడ్ టెస్టు నిర్వహించడం జరిగింది. దాసరి చంద్రమౌళి మాట్లాడుతూ పటేల్ ఐ కేర్ మరియు మెడికవర్ హాస్పిటల్ వారికి గ్రామ గౌడ సంఘం తరపున మరియు ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హాస్పిటల్ వారిని అభినందించారు.పటేల్ ఐ మంథని వ్యవస్థాపకులు బుద్ధార్థి సతీష్ కుమార్. లింగంపేట కృష్ణ చారి స్వచ్ఛందంగా పటేల్ ఐ కేర్ వాలంటరీగా విధిలో పాల్గొన్నారు డా, అక్షిత్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్ ,కో ఆర్డినేటర్ శ్రీకాంత్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ మెడికల్ బృందం ఈ కార్యక్రమంలో అల్లాడి యాదగిరిరావు, చీరాల వెంకటేష్, గౌడిశెట్టి సత్తయ్య, సన్నీ, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముషీరాబాద్ స్పెషల్ ఆర్ఐ మహేష్ జన్మదిన శుభాకాంక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (అక్షర వేదం) :** ముషీరాబాద్ మండల కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ స్పెషల్ ఆర్ఐ జన్మదిన వేడుకలను మంగళవారం కేక్ కట్ చేసి తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యాలయం డిప్యూటీ తహశీల్దార్ చందన, ఆర్ఐ జ్యోతి, రాము, ప్రణీత్, శివ, వీరేష్, ఫహద్ అల్ హాసన్, జమాలోద్దీన్ శుభాకాంక్షలు తెలిపారు.



# వైద్య అధికారిని పట్ల దురుసుగా ప్రవర్తించడం హేయమైన చర్య..!

**● డిఎంహెచ్ఓ విధులకు ఆటంకం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: మాదిగ లాయర్స్ ఫెడరేషన్**

**● ఆసుపత్రి తనిఖీ చేస్తున్న దళిత అధికారిని బెదిరింపులకు గురిచేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.. ఎంఎల్ఎఫ్ అధ్యక్షులు జూపాక వెంకటి డిమాండ్**




**అక్షర వేదం/గోదావరిఖని: ఏప్రిల్ 29:** గోదావరిఖనిలోని శ్రీ మమత ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో అనుమతి లేకుండా లింగ నిర్ధారణ స్కానింగ్ మిషన్ నిర్వహిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్నకుమారి శనివారం ఆసుపత్రి తనిఖీ వచ్చిన సందర్భంగా సిబ్బంది సహకరించకపోగా రాజకీయ నాయకులు, ఐఎంఏ వైద్యులు అధికారిని ని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం, అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపులకు పాల్పడటాన్ని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు జూపాక వెంకటి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో జూపాక వెంకటి మాట్లాడుతూ.. ప్రభుత్వ జిల్లా వైద్య అధికారిని తనిఖీకి వచ్చిన సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది సహకరించక దుర్భాషలాడటం రాజకీయ నాయకులు ఐఎంఏ వైద్యులు ఈ ఘటనలో జోక్యం చేసుకొని జిల్లా అధికారిని బెదిరింపులకు గురి చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తీవ్రంగా శిక్షించాలని అన్నారు. ప్రజలను కాపాడాల్సిన వైద్యులు ఒక మాఫియాల ఏర్పడి ప్రజల జీవితాలతో చెలగాటం అసలు గోదావరిఖనిలో ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ఆసుపత్రులు మెడికల్ షాపుల వివరాలు వెల్లడించాలని అనుమతి లేని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులు జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రజలను రోగులను కాపాడాల్సిన వైద్యులు ప్రజలను రక్షిస్తూ నగర అభివృద్ధికి సహకరించాల్సిన రాజకీయ నాయకులు ఒక మాఫియాల ఏర్పడి వైద్యాన్ని వ్యాపారంగా మార్చి డబ్బులు దండుకోవడం పరిహాసంగా వ్యవహరిస్తున్నారని ప్రజాస్వామ్యానికి ఇలాంటి విధానాలు మంచివి కాదని, స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత నాయకులపై చర్యలు తీసుకోవాలని వైద్యులు వ్యాపారంగా కాకుండా ప్రజలను కాపాడేందుకు వైద్యశాలలు ఏర్పాటు చేసి నగర అభివృద్ధిలో గోదావరిఖని వైద్యులు కూడా అగ్రభాగాన నిలబడి పేద ప్రజలను కాపాడే నగరంగా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులిపాక ప్రవీణ్ కుమార్, ఇరుగురాళ్ల సంతోష్, గాజుల రాజ్ కుమార్, కాదాశి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల అనిత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గజ్జెల్లి లావణ్య కీ. శే. నర్సింహ కూతురు వివాహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ఆర్థిక సహాయం అందజేశారు.

## ఆత్మకూరు(ఎం)మండల ప్రజలకు మండల పోలీసు వారి విజ్ఞప్తి



**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజున ఎస్సై ఎన్ కృష్ణయ్య పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఈ మధ్య కాలంలో ఆలేరు మొటకొండూరు ఏరియాలో ఒకటేసారి వరుస ఇండ్లలో దొంగతనాలు అయినాయి. ఇంకా హయత్ నగర్ ఏరియా గొర్ల దొంగతనం జరిగింది. కావున మీరందరూ జాగ్రత్తగా ఉండి కొత్త వాళ్ళు వచ్చినపుడు పోలీసు వారికి ఇన్ఫర్మేషన్ ఇవ్వండి. పోలీసు వారితో పాటు ఉండి ఏటువంటి దొంగతనలు జరుగకుండా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అందుకోసం పోలీసు వారికి సహక రించాల్సింగా ఆత్మకూరు ఎస్సై ఎన్ కృష్ణయ్య మరియు పోలీసు సిబ్బంది విడుదల చేసిన ఒక్క ప్రకటనలో మండల ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తాసిల్దార్ నాగరాజు



**అక్షర వేదం/నరసింహులపేట ఏప్రిల్ 29:** పెద్దనాగారం స్టేజి మరియు వంటడుపుల స్టేజి నందుగల పిపిసి సెంటర్లను తనిఖీ చేసిన తాసిల్దార్ సిహెచ్ నాగరాజు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంబంధిత ఐకెపి సిసి సొసైటీ సంబంధించిన ఇన్చార్జిలు పాల్గొన్నారు.. రైతులకు మరియు హమాలీలకు మరియు ఇన్చార్జి లకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది, కొనుగోలు కేంద్రాలలో సెంటర్లో వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్ కూడా అందుబాటులో ఉన్నాయని తాసిల్దార్ తెతెలిపారు రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి, ఇప్పటివరకు ఎంత ,పరిమాణంలో ధాన్యం సేకరించారు, రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించారని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్ల వద్ద ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. ఎక్కడ కూడా తరుగు, కడ్తా పేరిట కోతలు విధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గన్నీ బ్యాగుల కొరత నెలకొనకుండా చూడాలని, నిర్దేశిత మిల్లులకు వెంట వెంటనే ధాన్యం తరలింపు కోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో టాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులను కలిసి వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2320 తో పాటు బోనస్ రూపేణా ప్రభుత్వం రూ.500 చొప్పున చెల్లించనుందని తెలిపారు. మద్దతు ధర బ్యాంకు ఖాతాలలో జమ అయిన వారం పది రోజుల అనంతరం బోనస్ డబ్బులు కూడా జమ అవుతాయని రైతులకు సూచించారు.

## డిఎంహెచ్ఓ విధులకు ఆటంకం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..!

**● జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసింది ప్రజాసంఘాలు..**



**అక్షర వేదం/పెద్దపల్లి జిల్లా( ప్రతినిధి) ఏప్రిల్ 29:** జిల్లా వైద్యాధికారిణి ఘటనలో జిల్లా వైద్య ఉద్యోగులు టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విధి నిర్వహణలో భాగంగా గోదావరిఖనిలోని శ్రీ మమతా హాస్పిటల్ లో తనిఖీ చేయగా అనుమతి లేని అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో చర్యలు తీసుకునే భాగంలో నిర్వాహకులు డాక్టర్ నాగిరెడ్డి, ప్రభుత్వ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఆర్జే స్వాతి కల్పించుకొని దాడికి తెగబడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక మాజీ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్ కూడా ఈ ఘటనలో పాల్గొన్నారన్నారు. అనిల్ కుమార్ పై తగిన చర్యలు తీసుకుంటూ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీరితోపాటు మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి అతని అనుచరులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య అధికారిని పై అక్రమ కేసు పెట్టిన ఆనంద్ కేసును ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు వాణిశ్రీ, బి శ్రీరాములు, డాక్టర్ బి.కిరణ్ కుమార్, వీరగోని శ్రీనివాస్, టిఎన్ జి ఓ హెల్త్ ఫోరం అధ్యక్షులు ఉమమహేశ్వర్, టి. జి. ఓ. హెల్త్ ఫోరం అధ్యక్షులు దేవీ సింగ్, రాష్ట్ర పారా మెడికల్ ఆఫీసర్ ల ఫోరం అధ్యక్షులు ఆర్ బి ఎస్ కె డాక్టర్లు, కె రమేష్, టి రాజేష్, సాలమ్మ, దాయా మని, ఎన్ హెచ్ ఎమ్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీలో పెలుడు





**అక్షర వేదం/యాదాద్రి భువన గిరి జిల్లా ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటా కోండుర్ మండలం కాటేపల్లి గ్రామ పరిధిలోని గోదావరి ప్రీమి యర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీలో పెలుడు సంభవించింది. కంపెనీలో పని చేస్తున్న 30 మంది సిబ్బందిలో 10 మందికి తీవ్రంగా గాయాలయ్యాయి. గాయాలైన క్షతగాత్రులను భువనగిరిలోని జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.పెలుడు దాటికి అందులో ఉన్న సామాగ్రి 100మీటర్ల దూరంలో ఎగిరిపడిది.సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## లక్కేపూర్ ప్రధాన రహదారి కల్వర్టు వద్ద పొంచి ఉన్న ప్రమాదం



**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 29:** లక్కేపూర్ ప్రధాన రహదారి కల్వర్టు వద్ద ప్రమాదం పొంచి ఉన్నది. ప్రయాణికులు ఏమాత్రం అజాగ్రత్తగా వెళితే గోతిలో పడి ప్రమాదానికి గురై అవకాశాలు ఉన్నాయి.ప్రధానంగా రాత్రిపూట ద్విచక్ర వాహనాలు ప్రమాదానికి గురై అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.గొయ్యి ఏర్పడి నెలలు గడుస్తున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎలాంటి ప్రమాదాలు జరగకముందే అధికారులు మేల్కొని కల్వర్టు వద్ద ఏర్పడ్డ గుంతను పూడ్చి మరమ్మత్తు చేయాలని లక్కేపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కలెక్టర్ కు నేషనల్ కజ్యూమర్ రైట్స్ అథారిటీ రిప్రెసెంటేషన్

**అక్షర వేదం/హన్మకొండ, ఏప్రిల్29:** నేషనల్ కన్స్యూమర్ రైట్స్ హన్మకొండ,వరంగల్ కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి మొదట ప్రావీణ్య కలెక్టర్ ని కలిసి ఆర్గనైజేషన్ తరపున రిప్రజెంటేషన్ అథారిటీ లెటర్ ఇవ్వడం జరిగింది.వారు ఆ లెటర్ ను అటాచ్డ్ చేసి డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కి పంపించడం జరిగింది.మేము కూడా సివిల్ సప్లై ఆఫీసర్ కొమురయ్య ని కలిసి స వివరంగా వారి రిప్రెజెంటేషన్ లీడ్ గురించి తెలపడం జరిగింది.అందుకు సివిల్ సప్లై ఆఫీసర్ సంతోషించి ఒక కాపీని తీసుకున్నారు.వాళ్ళ సూపరిండెంట్ తో మాట్లాడి ప్రభుత్వం తరపున ఎటువంటి సమాచారం ఉన్న మీకు తెలియజేయ గలమని అందులో మీకు సంబంధించిన మెంబర్స్ వివరాలు రాసుకొని మీరు ఇచ్చిన ట్రస్ట్ డీడ్ కాపీ,సంస్థల నుంచి ఇచ్చిన లెటర్ ఆఫీసులో తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గారే పెల్లి ప్రభాకర్,మెరుగు రాధాకృష్ణ ,దుబ్బ నారాయణ,చిట్టి మిల్ల విజయ్ కుమార్,బుర్రి ప్రభు,సిహెచ్ మౌనిక,రేపల్లి స్వర్ణజ పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవు: జిల్లా సంక్షేమాధికారి ధనమ్మ



**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 29:** అక్షయ తృతీయ పురస్కరించుకొని బాల్య వివాహాలు జరగటానికి అవకాశం ఉండటం తో బాల్య వివాహ నిషేధ చట్టం 2006 పై కురవి వీరభద్ర స్వామి దేవాలయంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యం లో అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ( డి డబ్ల్యు ఓ) దనమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను, వివరించారు. కురవి దేవాలయ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా అధికారులు, పురోహితులు, గుడి సిబ్బంది అందరూ కలసి కట్టుగా పనిచేయాలని, అలాగే బాల్య వివాహాలు జరిపించే వారి వివరాలను చైల్డ్ హెల్ప్ లైన్ ,పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని , బాల్య వివాహాలు జరిపించే వారిపై చట్టరీత్య చర్య తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమ అనంతరం మండల రెవిన్యూ అధికారి శ్వేత ద్వారా బాల్య వివాహం పై పోస్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో డోర్నకల్ ప్రాజెక్టు సీడీపీవో లక్ష్మి,ఐసీడీఎస్ సూపర్వైజర్ రమణ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ( డి సి పి యు), బాలల సంరక్షణ అధికారులు నరేష్, వీరన్న, రమేష్ ,చైల్డ్ హెల్ప్ లైన్ ( సిహెచ్ఎల్) కో ఆర్డినేటర్ వెంకటేష్, అనిల్, కల్యాణి , దేవాలయ సిబ్బంది రవికుమార్, విజయ మరియు పూజారులు శ్రీనివాస్, మరియు అంగన్వాడీ టీచర్లు ( ఏ డబ్ల్యూ టి ఎస్), దేవాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండుగకు హాజరైన డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**అక్షర వేదం/నర్సంపేట ఏప్రిల్ 29:** నర్సంపేట రూరల్ మండలం నాయకులు భట్టు మదన్ ఆహ్వానం మేరకు నర్సంపేట రూరల్ మండలంలోని బోజ్యనాయక్ తండాలో జరిగిన దుర్గమ్మ పండుగకు హాజరైన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి కి తండా వాస్తవ్యులు ఆలయ కమిటీ సభ్యులు ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి,యువ మోర్చ జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము,బూత్ అధ్యక్షులు వీరన్న,సన్నిహితులు,మిత్రులు, ఆత్మీయులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.





# ఎన్టీఆర్-నీల్ కాంబినేషన్

### - 2026 జూన్ రిలీజ్ అంటూ ప్రకటన

ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ ఈ కాంబినేషన్లో సినిమా అనగానే అంచనాలు ఆకాశాన్నంటాయి. కెజియఫ్, సలార్ సినిమాల తర్వాత ప్రశాంత్ నీల్ చేస్తున్న సినిమా కావడం ఒకటైతే ఇది ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్ అవడం టైగర్ ఫ్యాన్స్ ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాలు టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తో పాటు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కన్నడ భామ రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తుండగా రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.కాగా ఈ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని పూజా కార్యక్రమాలు నిర్వహించిన రోజు ప్రకటించారు మేకర్స్. కానీ అనుకోని కారణాల కారణంగా షూటింగ్ వాయిదా పడుతూ వస్తుండడం, మధ్యలో వార్ 2కు ఆగష్టులో ప్రమోషన్స్ కోసం డేట్స్ ఇవ్వాల్సి ఉండడం వంటి కారణంగా ఈ సినిమా సంక్రాంతికి రాదు అనే వాదనలు వినిపించాయి. ఆ వాదనలకు తెరదించుతూ న్యూ రిలీజ్ డేట్ ను ప్రకటించారు మేకర్స్. 2026 జూన్ 25న ఎన్టీఆర్ నీల్ సినిమాను రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేసారు. అలాగే యంగ్ టైగర్ పుట్టిన రోజు కానుకగా మే 20న న ఎన్టీఆర్, నీల్ సినిమా గ్లిమ్స్ రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వారం క్రితం యంగ్ టైగర్ ఈ సినిమా సెట్స్ లో పాల్గొన్నారు.

# హీరోల కోసం త్రివిక్రమ్ చూపు

### - వెంకటేశ్‌తో చేస్తాడన్న ప్రచారం



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పైనే అందరి చూపు ఉన్నా..ఆయన చూపు ఎవరి వైపు అన్నదే ఇప్పుడు చర్చ. నిత్యం పెద్ద హీరోలు, భారీ బడ్జెట్ సినిమాలతో త్రివిక్రమ్ కాంపౌండ్ కళరళలాడేది. కానీ ఇప్పుడు వెలవెల బోతోంది. త్రివిక్రమ్ తో సినిమా చేసేందుకు హీరోలు దొరకని పరిస్థితి. హీరో అంటే ఇక్కడ స్టార్ హీరోలండి బాబు. ఈ పరిస్థితి రావడానికి కారణం కూడా మన గురూజీనే. కేవలం స్టార్ హీరోలతో మాత్రమే సినిమాలు చేస్తానని పట్టుబడతాడు. అదే దెబ్బ కొట్టేసింది. ఎందుకంటే స్టార్ హీరోలు అందరూ పాన్ ఇండియా బడ్జెట్ లో చేసేస్తున్నారు. పైగా రియలస్టిక్ సినిమాలకే జెండా ఊపుతున్నారు. క్లాస్ సినిమాలు తీసే త్రివిక్రమ్ కు ఇది అడ్డంకిగా మారింది. బన్నీతో సినిమా ఉంటుందని ప్రచారం జరిగినా.. అది ఇప్పట్లో ఉండేలా కనిపించలేదు. అట్లీ మూవీ అయ్యాకే ఉంటుంది. దానికి ఇంకో మూడేళ్లు పడుతుంది. అప్పటి దాకా ఖాళీగా ఉండటం కన్నా వెంకటేశ్ తో తీస్తే బెటర్ అంటున్నారు. కానీ దానికి త్రివిక్రమ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావట్లేదు. త్రివిక్రమ్ తో చేయడానికి వెంకీ సిద్ధంగానే ఉన్నాడు. ప్రస్తుతం భారీ హిట్ తో ఖాళీగా ఉన్నాడు. కాబట్టి వెంకీతో మూవీ చేసి తానేంటూ త్రివిక్రమ్ నిరూపించుకుంటే బెటర్ అంటున్నారు ఆయన ఫ్యాన్స్. వెంకీ నటించిన ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలకు త్రివిక్రమ్ డైలాగులు రాశాడు. ఇద్దరి కాంబోలో వచ్చిన నువ్వు నాకు నచ్చావ్ పెద్ద హిట్. కాబట్టి మళ్లీ ఓ మూవీ చేస్తే బాగుంటుందని వీరి ఫ్యాన్స్ అంటున్నారు. మరి త్రివిక్రమ్ ఏం చేస్తాడో చూడాలి.

# గురునానక్ పాత్రలో అమీర్ ఖాన్ పోస్టర్

### - అది నకిలీదంటూ టీమ్ స్పష్టీకరణ

బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్.. సిక్కు మతస్థుల దైవం అయిన గురునానక్ బయోపిక్ చేస్తున్నట్లు అతడి రూపంలో ఉన్న ఒక పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.. తాజాగా ఈ వార్తలపై అమీర్ ఖాన్ టీమ్ స్పందించింది. ఆ పోస్టర్ పూర్తిగా నకిలీదని, అది కృత్రిమ మేధస్సు ద్వారా సృష్టించిన పోస్టరని టీమ్ చెప్పుకొచ్చింది. ఈ విషయంపై అమీర్ ఖాన్ టీం స్పందిస్తూ.. గురునానక్‌గా అమీర్ ఖాన్‌ను చూపిస్తున్న పోస్టర్ పూర్తిగా నకిలీది. దానిని ఎఐ ద్వారా తయారు చేశారు. అమీర్ ఖాన్‌కు అలాంటి ప్రాజెక్ట్‌తో ఎలాంటి సంబంధం లేదు. ఆయన గురునానక్‌ను ఎంతో గౌరవిస్తారు. ఎలాంటి అగౌరవకరమైన చర్యలకు ఆయన మద్దతు ఇవ్వరు. దయచేసి ఇలాంటి నకిలీ వార్తలను నమ్మవద్దని పేర్కొన్నారు.ఈ పోస్టర్‌ను ఒక నకిలీ యూట్యూబ్ ఛానెల్ ద్వారా వ్యాప్తి చేయడంతో సిక్కు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ ఘటనపై శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీకి కూడా ఫిర్యాదు అందింది. ఇది మత సామరస్యాన్ని దెబ్బతీసేందుకు జరిగిన ఉద్దేశపూర్వక ప్రయత్నంగా ఉందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా, అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్ ఈ మోసాన్ని వెంటనే బహిరంగంగా ఖండించాలని, తమకు దీనితో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేయాలని డిమాండ్ చేసింది.





# వరుణ్ తేజ్..మేర్లపాక కాంబోలో మూవీ

బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్స్ తో డౌన్ ఫాల్ లో ఉన్నాడు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్. ఎన్నో ఆశలు పెట్టుకున్న మట్కా మొదటి ఆటకే మకాం సర్దేసింది. దీంతో కాస్త గ్యాప్ తీసుకుని కథలపై దృష్టి పెట్టిన ఈ మెగా హీరో యంగ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ డైరెక్షన్ లో సినిమా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు కొరియన్ కనకరాజ్ అనే క్రేజీ టైటిల్ ఫిక్స్ చేసినట్టు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లోని ఆచార్య సెట్ లో జరుగుతుంది. సినిమాలో వచ్చే ఐటమ్ సాంగ్ కోసం అక్కడ నిర్మించిన ప్రత్యేక సెట్స్ లో సాంగ్ షూట్ చేస్తున్నారు. ఈ కోసం హాట్ బ్యూటీని రంగంలోకి దింపుతున్నారు. హుషారు, బంగార్రాజు వంటి సినిమాలలో మెప్పించిన దక్షా నాగర్కర్ కొరియన్ కనకరాజ్ లో వరుణ్ తేజ్ తో కలిసి ఆడిపాడనుంది. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న వరుణ్ తేజ్ ఈ సినిమాతో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వలని భావిస్తున్నాడు. ఈ సినిమా కోసం వరుణ్ తేజ్ తైక్వాండో లో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాడు. వరుణ్ తేజ్ కెరీర్ లో 15వ సినిమాగా వస్తున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. మరి వరుణ్ ఆశను మేర్లపాక గాంధీ నెరవేరుస్తాడో లేదో రానున్న రోజుల్లో తెలుస్తుంది.




# హిట్-3తో వస్తున్న నాని

హ్యాట్రిక్ హిట్స్‌తో మంచి జోష్ మీదున్నాడు నాని. దసరా, సరిపోదా శనివారంతో హండ్రెడ్ క్రోర్ హీరోగా ఛేంజయిన న్యాచురల్ స్టార్ నుండి వస్తోన్న చిత్రం హిట్ 3. ఇప్పటి వరకు నాని కెరీర్‌లోనే మోస్ట్ వయెలెంట్ పిక్చర్‌గా రాబోతుంది. మే 1న థియేటర్లలోకి వచ్చేస్తున్నాడు అర్జున్ సర్కార్. ఇప్పటి వరకు ఈ సిరీస్ నుండి వచ్చిన టూఫిల్మ్స్ మంచి హిట్ కొట్టడంతో పాటు నాని హీరో కావడంతో హిట్ 3పై భారీ అంచనాలున్నాయి. అయితే హిట్ 3కి టఫ్ కాంపిటీషన్ ఇచ్చేందుకు హాలీవుడ్ తో పాటు కోలీవుడ్ చిత్రాలు వచ్చేస్తున్నాయి. సంక్రాంతి సీజన్ తర్వాత ఇప్పటి వరకు డ్రై సీజన్ నడిచింది. కొన్ని అడపా దడపా చిత్రాలు కొన్ని డబ్బింగ్ మూవీస్ సందడి చేశాయి. ఏప్రిల్ మొత్తం బాక్సాఫీస్ డల్ అయ్యింది. ఇప్పుడు మేలో వచ్చే సినిమాలపైనే హోప్స్. మేడేన వచ్చేస్తున్నాడు నాని. ఇదే సినిమాను పాన్ ఇండియా భాషల్లో డబ్ చేసి రిలీజ్ చేస్తున్నారు. అయితే సౌత్, నార్త్ బెల్టులో హిట్ 3తో కొన్ని సినిమాలు పోటీపడుతున్నాయి. ముందుగా సూర్య.. హిట్ 3కి పోటీగా రెట్రోను మల్టీ లాంగ్వేజ్‌లో సినిమాను దింపుతున్నాడు. అలాగే టూరిస్ట్ ఫ్యామిలీ తమిళనాడులో రెట్రోతో పాటు హిట్ 3కి పోటీగా రాబోతుంది. హిందీ బెల్ట్‌లో చూస్తే సీనియర్లు అజయ్ దేవగన్ 2018లో వచ్చిన సక్సెస్ ఫుల్ మూవీ రైడ్‌కు సీక్వెల్‌గా రైడ్ 2 మే 1న రిలీజ్ చేస్తున్నాడు. సంజయ్ దత్ ది భూత్నీ కూడా అదే రోజు భయపెట్టేందుకు వస్తోంది. ఈ సినిమాలకే పిచ్చ కాంపిటీషన్ ఉంటే హాలీవుడ్ నుండి థండర్ బోల్ట్స్ వివిధ భాషల్లో రిలీజౌతుంది. ఇంత టఫ్ కాంపిటీషన్ ఉన్నప్పటికీ.. డేర్ చేసి వస్తున్నాడు నాని. ఇప్పటికే విపరీతమైన ప్రమోషన్లను చేసిన న్యాచురల్ స్టార్. వీటికి తోడు ఐపీఎల్ ఉండనే ఉంది. మరీ ఇన్ని అవరోధాలను దాటుకుని నాని హిట్3 ఎలాంటి హిట్ కొడతాడో చూడాలి.



# చిత్రదర్శకురాలుకు అరుదైన గౌరవం

### - ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీలో కపాడియాకు చోటు

భారతీయ చలనచిత్ర దర్శకురాలు పాయల్ కపాడియాకి అరుదైన గౌరవం లభించింది. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025 జ్యూరీలో పాయల్ చోటు దక్కించుకున్నారు. గతేడాది పాయల్ దర్శకత్వంలో వచ్చిన 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్స అనే చిత్రం కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో గ్రాండ్ పిక్స్ అవార్డు గెలుచుకున్న విషయం తెలిసిందే. ముంబై, కొంకణ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రం మహిళా స్నేహం, ప్రేమ ఆకాంక్షల గురించి రూపొందించబడింది. ఈ సినిమా విడుదలై ప్రశంసలు అందుకోవడమే కాకుండా.. 30 సంవత్సరాల తర్వాత కేన్స్ ఫెస్టివల్‌లో నిలిచిన మొదటి భారతీయ చిత్రంగా చరిత్ర సృష్టించింది. అయితే తాజాగా పాయల్ కపాడియా జ్యూరీ మెంబర్‌గా చోటు దక్కించుకుంది. ఈ వేడుకలో ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ అధ్యక్షురాలిగా ఫ్రెంచ్ నటి జూలియెట్ బినోష్ వ్యవహరించనుండగా.. జ్యూరీలో పాయల్‌తో పాటు హాలీవుడ్ నటి హాలీ బెర్రీ, ఇటాలియన్ నటి ఆల్బా రోర్‌వాచర్, కొరియన్ దర్శకుడు హాంగ్ సాంగ్సూ, కాంగోలీస్ దర్శకుడు డైయెడో హమాడి, మెక్సికన్ దర్శకుడు కార్లోస్ రేగాడాస్, ఫ్రెంచ్-మొరాకన్ రచయిత్రి లీలా స్లిమాని కూడా సభ్యులుగా చోటు దక్కించుకున్నారు. గతేడాది దర్శకురాలిగా ఎంట్రీ ఇచ్చిన పాయల్ ఈసారి జ్యూరీ సభ్యురాలిగా కేన్స్‌లో భారతీయ సినిమాకు ప్రాతినిధ్యం వహించనుంది. ఈ చలనచిత్రోత్సవం మే 13 నుంచి 24 వరకు ఫ్రాన్స్‌లోని కేన్స్‌లో జరగనుంది.

